


అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత

# నీతిని ఆయుధముగా ధరించుము

మునుపెన్నడూ లేనంతగా "నేడు మన కన్నుల ఎదుట సమకూడిన పాపము, చెడుతనము, మరియు కీడుల గొప్ప సమూహమునకు వ్యతిరేకముగా మనము మోహరింపబడియున్నాము అని భూమిపైన దేవుని ప్రవక్త యైన అధ్యక్షులు థామస్ ఎస్. మానసన్ ప్రకటించారు.[1]

అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ 50 సంవత్సరాల క్రితం ఆ మాటలను చెప్పారని తెలుసుకొనుటకు మీరు ఆశ్చర్యపడుచున్నారా? ఆ కాలములోనే దుష్టత్వము యొక్క వ్యూహమునకు వ్యతిరేకంగా మనము ఉంచబడిన, ఈరోజు దుష్టత్వము మనల్ని ఎంత ఎక్కువగా భయపెడుతుంది? మంచి కారణము కొరకు. ప్రభువు మన యుగమును గూర్చి ప్రకటించాడు, "ఇదిగో, శత్రువు జతకూడియున్నాడు" (సి మరియు ని 38:12).

"మనమందరము సమీకరించబడిన ఆ"[2] యుద్ధము మనము భూమిమీద పుట్టకముందు ప్రారంభమైంది. అది అనేక వేల సంవత్సరాల క్రితం మరియు మర్తత్వమునకు ముందు భూమిమీద పుట్టకముందు ప్రారంభమైంది, అక్కడ సాతాను తిరుగుబాటు చేసాడు, మరియు మానవుని యొక్క కర్తృత్వమును నాశనము చేయాలని కోరాడు" (మోషే 4:3).

సాతాను ఆ యుద్ధము మరియు భూమిమీద అతడు దేవుని యొక్క పరిశుద్ధులతో యుద్ధమును కోల్పోయాడు "భూమిమీదకు పడద్రోయబడ్డాడు" (ప్రకటన 12:9), అక్కడ నేడు అతడు తన యుద్ధమును కొనసాగించును. ఇక్కడ భూమిమీద "అతడు దేవుని యొక్క పరిశుద్ధులతో యుద్ధము చేయును, మరియు అబద్ధాలు, మోసము, మరియు శోధనలతో వారిని చుట్టిముట్టియున్నాడు" (సి మరియు ని 76:29).

అతడు ప్రవక్తలు మరియు అపొస్తలులకు వ్యతిరేకంగా యుద్ధము చేయును. అతడు పవిత్రత చట్టము మరియు వివాహము యొక్క పరిశుద్ధతకు వ్యతిరేకంగా యుద్ధము చేయును. కుటుంబము మరియు దేవాలయమునకు వ్యతిరేకంగా చేయును. అతడు మంచిది, పవిత్రమైనది మరియు పరిశుద్ధమైన దానికి వ్యతిరేకంగా యుద్ధము చేయును.

అటువంటి శత్రువుతో మనము ఎలా యుద్ధము చేయగలము? మన ప్రపంచమును చుట్టముడుతున్న చెడుకు వ్యతిరేకంగా మనము ఎలా పోరాడగలము? మన ఆయుధము ఏమిటి మన మిత్రపక్షాలు ఎవరు?

## గొఱ్ఱె పిల్ల యొక్క శక్తి

మనము అనుమతించే మేరకు మాత్రమే సాతాను మనపై శక్తిని కలిగియుంటాడని ప్రవక్త జోసఫ్ స్మిత్ బోధించాడు.[3]

మన కాలమును చూస్తూ, నీఫై "భూతలమంతటి మీద చెదరియున్న గొఱ్ఱె పిల్ల యొక్క సంఘము యొక్క పరిశుద్ధులపైన మరియు ప్రభువు యొక్క నిబంధన జనులపైన దేవుని యొక్క గొఱ్ఱె పిల్ల యొక్క శక్తి దిగి వచ్చుట చూచితిని మరియు వారి గొప్ప మహిమలో పరిశుద్ధను మరియు దేవుని యొక్క శక్తిని ఆయుధములగ ధరించుకొని యుండిరి" (1 నీఫై 14:14; వివరణ చేర్చబడింది).

నీతిని మరియు శక్తిని కవచముగా మనము ఎలా ధరించుకోవాలి? మనము సబ్బాతుదినమును పరిశుద్ధముగా ఆచరిస్తాము మరియు యాజకత్వమును గౌరవిస్తాము. మనము అతడు పరిశుద్ధ నిబంధనలు చేస్తాము. మన కుటుంబ చరిత్రపై పనిచేస్తాము, మరియు దేవాలయమునకు హాజరవుతాము. మనము నిరంతరము పశ్చాత్తాపడుటకు ప్రయానపడతాము మరియు "మా పాపముల యొక్క క్షమాపణను పొందునట్లు మరియు మా హృదయాలు శుద్ధియగునట్లు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్త రక్తమును ఉపయోగించుటకు" (మోషైయ 4:2) ప్రభువుతో వేడుకుంటాము. మనము ప్రార్థన చేస్తాము, సేవ చేస్తాము, సాక్ష్యమిస్తాము, మరియు యేసు క్రీస్తునందు విశ్వాసము సాధన చేస్తాము.

"(మన) మనస్సులలో నిరంతరము జీవపు మాటలను విలువైనదిగా" (సి మరియు ని 84:85) భద్రపరచు, నీతి మరియు శక్తితో కూడా మనల్ని మనం ధరించుకుంటాము. పరిశుద్ధ లేఖనాలందు మరియు మరుసటి నెల సర్వసభ్య సమావేశమందు ఆయన చిత్తము, మనస్సు మరియు స్వరమును పంచుకొను ప్రభువు యొక్క ఏర్పరచబడిన సేవకుల మాటలలో మనల్ని మనము లీనము చేసుకొనుట ద్వారా ఆ మాటలను మనము విలువైనదిగా భద్రపరచుకుంటాము. (సి మరియు ని 68:4 చూడుము).

వ్యతిరేకంగా మన యుద్ధములో, తెరకు రెండు వైపుల నుండి సహాయము వచ్చునని మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మన మిత్రపక్షాలు నిత్య తండ్రియైన దేవుడు, ప్రభువైన యేసు క్రీస్తు, మరియు పరిశుద్ధాత్మను కలిగియున్నాము.

కన్నులకు కనపడని పరలోక సైన్యమును కూడా మన మిత్ర పక్షాలుగా కలిగియున్నాము వారు దుష్ట సైన్యమును ఎదుర్కొన్నప్పుడు, భయపడుచున్న యువకునితో, "భయపడవద్దు," అని ఎలీషా చెప్పాడు, "మన పక్షమున నున్న వారు వారికంటె అధికులై యున్నారని చెప్పెను" (2 రాజులు 6:15—16 చూడుము).

మనము భయపడనవసరం లేదు. దేవుడు తన పరిశుద్ధులను ప్రేమిస్తున్నాడు. ఆయన మనల్ని ఎన్నడూ విడిచిపెట్టడు.

ప్రార్థనకు జవాబుగా, దేవుడు, చెడు నుండి నన్ను విడిపించుమన్న నా మనవులను నెరవేర్చాడని నేను ఎరుగుదును. తండ్రియైన దేవుడు, లోక రక్షకుడు, మరియు పరిశుద్ధాత్మ యొక్క సహాయముతో, మనము ఎదుర్కొను చెడు శక్తులేవైనప్పటికిని, ఎదిరించుటకు తగినంత శక్తి కంటె ఎక్కువ మనమివ్వబడతామని మనము హామీ ఇవ్వబడతాము.

అంతిమ విజయములో మనము విశ్వాసము కలిగియుండునట్లు మనము ఎల్లప్పుడు నీతిని ఆయుధముగ ధరించుకొందాము.

---

### ఈ సందేశమునుండి బోధన

చెడుకు వ్యతిరేకంగా మనము ఒక యుద్ధమునకు సిద్ధపడుచున్నామని అధ్యక్షులు ఐరైంగ్ మనకు గుర్తు చేయుచున్నారు. మీరు బోధించు వారితో, "మనమందరం సమీకరించబడ్డాము" (కీర్తన, సం. 250) పాడుట ద్వారా మీరు ప్రారంభించగలరు. తరువాత వారి కుటుంబమును కాపాడుకొనుటకు నీతి మరియు మేధోమథనము ద్వారా వారు ఎలా కాపాడబడ్డారో పంచుకొనుటకు మీరు వారిని ఆహ్వానించవచ్చు, అవి ఆరోగ్యకరమైన మీడియా, కుటుంబ సలహాసభలు లేక కుటుంబ గృహ సాయంకాలము వంటివి. వారి కుటుంబము యొక్క ప్రాకారములను ఎలా కట్టుకోవాలో మీరు వారిని ప్రార్థనాపూర్వకంగా ధ్యానించమని సవాలు చేయుము మరియు వారి ఆలోచనలను అమలు చేయుటకు ఒక ప్రణాళిక చేయమని వారిని ప్రోత్సహించుము.

## యువత

### నేను ముందే నిర్ణయించుకున్నాను

మాడిసన్ థాంప్సన్ చేత

యువతుల తరగతిలో వారి కుర్చీలలో చాలామంది యువత మెలికలు తిరుగునట్లు చేసిన లైంగిక పరిశుద్ధత—అనే విషయముపై ఒక విలువైన పాఠమును నేను నేర్చుకున్నాను. ఆరోజు నేను నేర్చుకున్నదంతా నాకు గుర్తులేదు, కాని నేను మా నాయకులలో ఒకరు తన వ్యక్తిగత ప్రమాణాలలో ఒకటి—లైంగికంగా పరిశుద్ధంగా

ఎల్లప్పుడు నిలిచియుండుట గురించి మాట్లాడుట నాకు గుర్తున్నది. ఆమె మాటలు నాతో నిలిచిపోయాయి, మరియు తరువాత నేను దానిని నా స్వంత వ్యక్తిగత విలువలలో ఒకటిగా అనుసరించుటకు తెలివిగల నిర్ణయాన్ని చేసాను.

క్రీడా ఘటన నుండి నేను బస్సులో ఇంటికి వెళుతున్నాను, బస్సులో ఎవరో ఒకరు సత్యము లేక ధైర్యము ఆటను మొదలుపెట్టారు. విసుగు చెంది, మిగిలిన పిల్లలు మరియు నేను చేరాము. నా వంతు వచ్చినప్పుడు, సరియైనది కాదని నాకు తెలిసిన దానిని చేయాలని నేను సవాలు చేయబడ్డాను. ఇది చేయటానికి నాకు కష్టమైన నిర్ణయము అయ్యుండవచ్చు. కాని మా యువతుల నాయకుల మాటలు నా మనస్సులోనిక్ వచ్చాయి, మరియు ఎంపిక సులభమైనది. నేను త్వరగా తిరస్కరించాను. ఆ పరిస్థితిలో నేనేమి చేయాలో నా మనస్సులో ముందే నిర్ణయించాను.

మనము సంఘానికి వెళ్ళి అక్కడ బోధింపబడిన విషయాల కొరకు స్థలము ఇచ్చినప్పుడు, మనము గొప్ప ఆత్మీయ బలము మరియు లోకము యొక్క శోధనలనుండి భద్రతతో మనము దీవించబడతాము.

*అమెరికా, యూటాలో రచయిత నివసించును.*

## పిల్లలు

### మీ ఆయుధమును ధరించుము

నేటి లోకములో అనేక చెడు విషయాలున్నాయి, సువార్త మనల్ని కాపాడే కవచము వలె ఉన్నది. మనల్ని కాపాడుటకు అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చెప్పిన 10 విషయాలను చదువుము. తరువాత మీ స్వంత కవచమును గీయుము మరియు రంగు వేయుము.

- సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించుము
- యాజకత్వమును గౌరవించుము
- నిబంధనలు చేయుము మరియు పాటించుము
- కుటుంబ చరిత్రపై పని చేయుట
- దేవాలయమునకు వెళ్ళుము
- పశ్చాత్తాపపడుము
- ప్రార్థించుము
- ఇతరులకు సేవ చేయుము
- మీ సాక్ష్యమును పంచుకొనుము
- లేఖనములను చదువుము

© 2017 చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము: 6:16. అనువాద ఆమోదము: 6:16. 97923 421 యొక్క అనువాదము

# యేసు క్రీస్తు మరియు ఆయన ప్రాయశ్చిత్తము యొక్క సహాయపడు శక్తి

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

*ప్రార్థనాపూర్వకంగా ఈ విషయములను చదివి, దేనిని పంచుకోవాలో తెలుసుకొనుటకు ప్రేరేపణ కొరకు వెదకండి. ఉపశమన సమాజము యొక్క ఉద్దేశమును గ్రహించుట నిత్యజీవము యొక్క దీవెనల కొరకు దేవుని యొక్క కుమార్తెలను ఎలా సిద్ధపరచును?*

"నన్ను బలపరచు వానియందే నేను సమస్తమును చేయగలను" (ఫిలిప్పీయులకు 4:13). "మనమందరము బలహీనతలను కలిగియున్నప్పటికిని, మనము వాటిని జయించగలము," అని ప్రథమ అధ్యక్షత్వ సందేశములో రెండవ సలహాదారుల డైటర్ ఎఫ్. ఉక్ డార్ఫ్ చెప్పారు. "వాస్తవానికి మనల్ని మనం తగ్గించుకొని మరియు విశ్వాసము కలిగియున్న యెడల, దేవుని యొక్క కృప ద్వారా, బలహీనమైన విషయాలు బలమైనవి కాగలవు."[1]

సిద్ధాంతము మరియు నిబంధనలలో మన రక్షకుడు చెప్పుచున్నాడు, "నేను మీ ముఖము యెదుట వెళ్ళెదను, నేను మీ కుడిచేతి ప్రక్కన మరియు మీ ఎడమ చేతి ప్రక్కన ఉందును, మరియు నా ఆత్మ మీ హృదయాలలో ఉండును, మరియు మిమ్మల్ని చేతులతో ఎత్తి పట్టుకొనుటకు నా దూతలు మీ చుట్టూ ఉంటారు" (సి మరియు ని 84 88).

"రక్షకుని యొక్ సహాయపడే శక్తిని ఎరిగి, గ్రహించి, మరియు ఆధారపడిన ఒకరి మాదిరి నీఫై," అన్ని పన్నెండు మంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ డేవిడ్ ఎ. బెడ్నార్ చెప్పుచున్నారు. "నీఫై సహోదరులు అతడిని తాళ్ళతో కట్టి అతడి నాశనమును యోచించారు. నీఫై యొక్క ప్రార్థనను దయచేసి గమనించుము: 'ఓ ప్రభువా, నీ యందు నాకున్న విశ్వాసమును బట్టి, నా సహోదరుల చేతులలో నుండి నన్ను విడిపించవా మరిముఖ్యముగా, నేను కట్టబడియున్న కట్లను కూడ, నేను త్రెంచి వేయగలునట్లు కూడ నాకు బలమునియ్యవా' (1 నీఫై 7:17 వివరణ చేర్చబడింది).

"... . నీఫై తన పరిస్థితులు మారాలని ప్రార్థన చేయలేదు. మేలుగా, అతడు తన పరిస్థితులు మార్చుకొనుటకు బలము కొరకు ప్రార్థించాడు. మరియు ఈ విధానములో ఖచ్చితంగా ప్రార్థన చేసాడు, ఎందుకనగా రక్షకుని యొక్క సహాయమిచ్చు ప్రాయశ్చిత్త శక్తిని ఎరిగి, గ్రహించి, మరియు అనుభవించాడు.

"నీఫై కట్టబడిన బంధకాలు అద్భుతంగా అతడి చేతులు మరియు మణికట్టుల నుండి పడిపోలేదు. అతడు తన సహజమైన సామర్థ్యము మించి పట్టుదల మరియు వ్యక్తిగత బలము రెండింటితో దీవించబడ్డాడని నేను సందేహిస్తున్నాను, ఆలాగున అతడు "ప్రభువు యొక్క బలమందు" (మోషైయ 9:17) పనిచేసాడు, వక్రీకరించాడు, మరియు తాళ్ళను బలముగా లాగాడు, చివరికి అక్షరాలా బంధనాలను త్రెంచగలిగాడు."[2]

## అదనపు లేఖనములు మరియు సమాచారము

యెషయా 41:10 ఈథర్ 12:27; reliefsociety.lds.org

### వివరణలు

1. Dieter F. Uchtdorf, "The Gift of Grace," *Liahona,* May 2015, 108.
2. David A. Bednar, "Strength beyond Our Own," *New Era,* Mar. 2015, 4.

### దీనిని ఆలోచించుము

యేసు క్రీస్తు యొక్క సహాయమిచ్చు మరియు ప్రాయశ్చిత్త త్యాగము మన బలహీనతలు బలముగా చేయబడుటకు ఎలా సహాయపడును?

© 2017 చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము: 6/16. అనువాద ఆమోదము: 6/16. 97923 421 యొక్క అనువాదము